RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 499 మంగళవారం 22 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana



# ఈటెలకు అగ్ని పరీక్ష

## కొత్త పార్టీ సాధ్యమేనా?

బీజేపీలో ఈటెల రాజేందర్ 'కమలం' యుద్ధం

'బహుజన జనతా సమితి'గా కొత్త పొలిటికల్ ఇన్నింగ్స్?

పొలిటికల్ రీఎంట్రీకి తెర లేచిందా?

సిద్ధాంతాలకందని రాజకీయ ప్రయాణం

ఈటెల రాజేందర్ బీజేపీని వీడి కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది. ఆయన సన్నిహితులు ఇప్పటికే "బహుజన జనతా సమితి" పేరుతో కొత్త పార్టీ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసినట్లు వార్తలు వస్తున్నాయి. "ప్రతి వార్డ్ మెంబర్ మనవాళ్లే" అంటూ ఈటెల ఇచ్చిన సందేశం కూడా ఈ కొత్త పార్టీ ప్రయత్నాలకు సంకేతమని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అభిమానుల నుంచి వస్తున్న అభ్యర్థనలు, ఒత్తిడి వల్లే ఆయన 'ఫైర్‌బ్రాండ్'లా మాట్లాడారని కథనం వివరించింది. ఇది కేవలం ఒక రాజకీయ ఎత్తుగడా? లేక నిజంగానే ఆయన కొత్త పార్టీని పెట్టి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారా? అన్నది వేచి చూడాలి.

హైదరాబాద్, జూలై 21, తెలంగాణ రాజకీయాలు మరో ఆసక్తికర మలుపు తీసుకున్నాయి. మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లోని ఓ కీలక నేతపై పరోక్షంగా గురిపెట్టిన తీవ్ర వ్యాఖ్యలు పెను దుమారం సృష్టించాయి. నిదానంగా, ఆచితూచి మాట్లాడే ఈటెల ఒక్కసారిగా 'అగ్గిరాముడి'లా మారడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఆయన మాటల వెనుక అసలు కథ ఏంటి? బీజేపీలో ఆయన అసంతృప్తికి కారణం ఎవరు? అనే ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి.

**ఈటెల ఆగ్రహానికి అంతుచిక్కని కారణాలు:**

**అధ్యక్ష పీఠం ఆశలేనా?**

ఈటెల రాజేందర్ తీవ్ర వ్యాఖ్యల వెనుక అనేక కోణాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా, ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పీఠంపై ఆయన పెట్టుకున్న ఆశలు ఆవిరైపోవడమే ఈ అసంతృప్తికి ప్రధాన కారణమని తెలుస్తోంది. తనను పక్కన పెట్టారన్న భావనతో ఈటెల తీవ్ర నిరాశకు గురయ్యారని, అందుకే తన

# హద్దులు దాటుతున్న ఈడీ

**లాయర్లకు సమన్లపై సుప్రీం కోర్టు ఆగ్రహం**

**మార్గదర్శకాలు రూపొందిస్తామని వెల్లడి**

ఈడీ అన్ని హద్దులు దాటుతున్నదని సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ సలహా ఇచ్చేందుకు లేదా దర్యాప్తు సందర్భంగా క్లయింట్లకు ప్రాతినిధ్యం వహించేందుకు న్యాయవాదులను ఈడీ పిలిపించడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం తెలియచేసింది.



# ఉభయ సభల్లో రభస

**'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు విపక్షాల డిమాండ్**

**కేంద్రం అంగీకారం**

**తొలి రోజు సభలో విపక్ష సభ్యుల డిమాండ్‌ను నెరవేర్చిన సర్కారు**

**సభ్యులు కోరుకున్నన్ని రోజులు చర్చ : రాజ్యసభ ఛైర్మన్**




ఢిల్లీ: పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'పై చర్చకు లోక్ సభ, రాజ్యసభలో విపక్షాలు పట్టుపట్టాయి. భారత్ - పాక్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు చేసిన వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయని మండిపడ్డాయి. దీనిపై పార్లమెంటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ చీఫ్, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై చర్చ కోసం రూల్ 267 కింద వారు రాజ్యసభలో వాయిదా నోటీసులను అందించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన అంశాలపై చర్చలో పాల్గొనేందుకు నిరాకరించారు. పహల్గామ్ ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'లపై రెండు రోజుల పాటు ఉభయ సభల్లో చర్చించాలని జీరో అవర్‌లో ఖర్గే డిమాండ్ చేశారు. దీనిపై విపక్ష

మిగతా 2లో

# ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా

**పార్లమెంట్ సమావేశాల తొలిరోజే అనూహ్య నిర్ణయం**

**మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే రాజీనామా**



## మూడు గంటల ముందే ప్రజలను

# అప్రమత్తం చేయాలి

**పదిహేను రోజుల పాటు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయాలి**

**వర్షాలు, పంటల సాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డులపై సీఎం సమీక్ష**

**హాజరైన మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు**

హైదరాబాద్‌జులై 20: వర్షాలు కురుస్తున్న వేళ పరిపాలన, జనజీవన ఇబ్బందులపై సర్కార్ దృష్టి సారించింది. వానలు, సీజనల్ వ్యాధులు, నీళ్లను ఒడిసిపట్టుకోని అవసరం మేర వినియోగించుకోవడం, యూరియా నిల్వలు, రేషన్ కార్డుల పంపిణీపై కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలపై 3 గంటల ముందే ప్రజలను అప్రమత్తం చేయాలి అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా ఉంటే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చించారు. నీళ్ల నిల్వ ఉండే ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడేటప్పుడు బయట ఉంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సాగు పనులు జోరుగా సాగుతున్న వేళ నీటి

మిగతా 2లో



# నీటి వాటాలు తేల్చకుండా కమిటీతో ఏం ప్రయోజనం

**బాబు ఎత్తుగడలో భాగమే ఢిల్లీ భేటీ**

**రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి పాత్రధారులు**

**గోదావరిని కొల్లగొట్టేందుకే అధికారుల కమిటీ..**

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి**



హైదరాబాద్, జూలై 21 : వరద జలాల పేరిట గోదావరిని కొల్లగొట్టేందుకే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారుల కమిటీని తెరపైకి తెచ్చారని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. చంద్రబాబు ఎత్తుగడలో భాగంగానే, ఆయన అనుకున్న పద్ధతుల్లోనే ఇటీవల ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించారని విమర్శించారు. అపెక్స్ కౌన్సిల్‌కు పిలువకుండా బలహీనమైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని లోబరుచుకొని గోదావరి జలాలను తరలించుకొపోయేందుకు ఎత్తులు వేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక పథకం ప్రకారమే చంద్రబాబు తనకున్న పరపతితో ప్రధాని మోదీపై, కేంద్రమంత్రిపై

మిగతా 2లో

**మహిళా అధికారుల లంచావతారం!**


**"చేయి తడిపితేనే పని"**

**ఏడాదిలో పట్టుబడిన 18 మంది మహిళా అధికారులు**

# ఆకాశంలో... అవినీతిలోనూ సగం

హైదరాబాద్, జూలై 21, : తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడుల్లో షాకింగ్ విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఒకప్పుడు పురుష అధికారులకే పరిమితమైన లంచగొండితనం, ఇప్పుడు మహిళా అధికారులనూ పట్టి పీడిస్తోంది. "ఎవరు ఏమైనా అనుకోని, చేయి తడిపితేనే పని" అనే సిద్ధాంతాన్ని పాటిస్తూ కొందరు మహిళా అధికారులు తమ శాఖల్లో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. ప్రజల నుంచి పని నిమిత్తం డబ్బులు వసూలు చేస్తూ, డబ్బులు ఇవ్వని వారి పనులను పక్కన పెడుతున్నారు. తద్వారా భారీగా అక్రమాస్తులు పోగేసుకున్నారు. అయితే, రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవు కదా! వారి లంచం వ్యవహారం బయటపడి, ఏసీబీ విస్తృత దాడుల్లో వారి బాగోతం బట్టబయలైంది. ఇప్పుడు వారి జీవితం జైలు పాలైంది.

మిగతా 2లో



## మూడు గంటల ముందే ప్రజలను అప్రమత్తం చేయాలి

నిర్వహణతో పాటు ఎరువుల అంశంలోనూ చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లకు ఆదేశించారు. సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్న రేవంత్ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఫర్టిలైజర్ షాపులన్నింటి ముందు స్టాక్ వివరాలు తప్పనిసరిగా బోర్డుపై డిస్ప్లే చేయాలని ఆదేశించారు. సబ్సిడీ ఎరువులను ఇతర అవసరాలు మళ్లిస్తూ రైతులకు నష్టం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని సీఎం స్పష్టం చేశారు. యూరియా అక్రమాలపై ఫిర్యాదు చేసేలా టోల్‌ఫ్రీ నెంబర్‌ను పబ్లిక్ ప్లేస్‌లలో పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో రేషన్ కార్డు కింద సన్నబియ్యం ఇవ్వడం వల్లనే రేషన్‌కార్డుల డిమాండ్ పెరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు 7లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో 96.95లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. 3.10కోట్ల మంది రేషన్ ఉపయోగించుకుంటున్నారని వివరించారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డుల పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, ఇన్‌చార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనాలని చెప్పారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ జరగాన్నారు. రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ ఆందోళన అవసరం లేదని తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యాలతో హైదరాబాద్‌లో 150 బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎం తెలిపారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా ముందుగానే టీవ్?లను పంపిస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జరిగే నష్టాల వివరాలను నమోదు చేయాలని అధికారులను సూచించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పీహెచ్?సీ. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలని చెప్పారు. పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ ఇవ్వాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సచివాలయంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్(ఏటీసీ), తెలంగాణ రైజింగ్-2047పై సీఎం మాట్లాడారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తవ్వాలన్నారు. ఈ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పారు. మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు సీఎంకు అధికారులు తెలిపారు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఇప్పటివరకు 49 అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఏటీసీల పూర్తికి అవసరమైతే నైపుణ్యం ఉన్న సంస్థల సహకారం తీసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. ఏటీసీల్లో ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ కోర్సులు నిర్వహించాలన్నారు. జీనోమ్ వ్యాలీలో మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. స్థలం కేటాయింపు, అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. గిగ్ వర్కర్స్ ప్రతిపాదిత పాలసీని అధికారులు సీఎంకు వివరించారు. సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదన చేసినట్లు తెలిపారు. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండాలని సీఎం ఆదేశించారు. గిగ్ వర్కర్ల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. వారికి ప్రమాద, వైద్య బీమా సౌకర్యాలు కూడా కల్పించాలని అధికారులకు చెప్పారు.

## ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా

**న్యూఢిల్లీ, జూలై 21:** ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 67(ఏ) అధికరణ కింద ఇది తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ మేరకు ఉపరాష్ట్రపతి కార్యాలయం ఈ లేఖను విడుదల చేసింది. తన బాధ్యతలను నిర్వర్తించడంలో పూర్తి సహకారాన్ని అందచేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాగా, మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. 2022లో ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేట్ కావడంతో ఆయన బెంగాల్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. విపక్ష అభ్యర్థి మార్గరేట్ అల్వాపై విజయం సాధించి ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. 710 ఓట్లకుగాను 528 ఓట్లు గెలుచుకుని 1997 తర్వాత అత్యధిక ఓట్లతో ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన మూడో వ్యక్తి ధన్‌ఖడ్. అంతకుముందు 1969లో రాష్ట్రపతి పదవికి పోటీ చేసేందుకు వీవీ గిరి, 1987లో రాష్ట్రపతిగా ఎన్నిక కావడంతో ఆర్ వెంకటరామన్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు.

## నీటి వాటాలు తేల్చకుండా కమిటీతో ఏం ప్రయోజనం

ఒత్తిడి తెచ్చి సమావేశం ఏర్పాటు చేయించారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎలాంటి ప్రాధాన్యం లేదని, వాస్తవానికి మన ముఖ్యమంత్రి తిరస్కరించాల్సిందని చెప్పారు. సోమవారం ఒక న్యూస్ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. నీటి వాటాలు తేల్చకుండా అధికారుల కమిటీతో ఎలాంటి ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు. నీటి వాటాలు తేలాలంటే కొత్త ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. పాత ట్రిబ్యునల్ ఇచ్చిన నివేదిక ప్రకారం గోదావరిలో నికర జలాలేవీ లేవని స్పష్టంచేశారు. అందుకే ట్రిబ్యునల్ రాకముందే బనకచర్లతోపాటు వరద జలాలపై హక్కులు సాధించుకొనేందుకు యత్నిస్తున్నారని, ఇందులో భాగంగానే అధికారిక కమిటీ పేరిట దొంగ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు కేంద్రానికి తన అవసరం ఉన్నదని గ్రహించే అటు కేంద్రాన్ని, ఇటు మన రాష్ట్ర ముఖ్యమంత్రిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారుల కమిటీ చెల్లుబాటు కాదని, ఎలాంటి అధికారం లేదని తేల్చిచెప్పారు. అధికారుల కమిటీ చెల్లుబాటు కానప్పటికీ, ప్రధాని మోదీ రంగంలోకి దిగి కమిటీ రిపోర్టు వచ్చిందని, దానికి ఒప్పుకోవాల్సిందేనని మన ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి, ఒప్పించే ప్రమాదం ఉన్నదని జగదీశ్‌రెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. సీబీఐ, ఈడీలను జేబు సంస్థలుగా వాడుతున్న మోదీకి చిన్నచిన్న అధికారులపై ఒత్తిడి తేవడం పెద్దపనికాదని పేర్కొన్నారు.

## ఈటెలకు అగ్నిపరీక్ష ?

రాజకీయ భవిష్యత్తుపై కొత్తగా ఆలోచిస్తున్నారని పత్రికా కథనం పేర్కొంది. బీజేపీలోని రాష్ట్ర నాయకుల మధ్య అంతర్గత కుమ్ములాటలు కూడా ఈటెల అసహనానికి ఆజ్యం పోశాయన్నది విశ్లేషకుల మాట.

**ఈటెల దూకుడు వెనుక కథ**

ఈటెల రాజేందర్ రాజకీయ ప్రస్థానం నిశితంగా పరిశీలిస్తే, ఆయనది ఎప్పుడూ ఒక నిర్మొహమాటమైన, సూటియైన బాట. పీడీఎస్‌యూ నేపథ్యం, వామపక్ష భావజాలం ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుంది. తెలంగాణ ఉద్యమంలోనూ, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లోనూ ఆయన నిక్కచ్చిగా వ్యవహరించారు. 'గులాబీ పార్టీకి మేం ఓనర్లం' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో బీఆర్ఎస్ నుంచి ఆయన బయటికి రావడానికి దారితీశాయని సన్నిహితులు చెబుతుంటారు. అనివార్య పరిస్థితుల్లోనే ఈటెల బీజేపీలోకి వెళ్లారని, పార్టీ సిద్ధాంతాలు నచ్చి కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అంటే, ఆయనది కేవలం రాజకీయ మనుగడకు సంబంధించిన ప్రయాణమే తప్ప, పూర్తి స్థాయి సిద్ధాంత నిబద్ధత కాదని అర్థమవుతోంది. ఇప్పుడు బీజేపీలోనూ అదే పరిస్థితి పునరావృతం కావడంతో, ఆయన మరోసారి తన రాజకీయ కార్యక్షేత్రాన్ని మార్చుకోవాలని యోచిస్తున్నారని అంచనా.

**భవిష్యత్ రాజకీయ చిత్రం:** ఈటెల రాజేందర్ నిజంగానే కొత్త పార్టీని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంటే, అది తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామానికి దారితీస్తుంది. లాభనష్టాలు, సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, అందరినీ కలుపుకుపోయే విధంగా ప్రణాళిక రూపొందించిన తర్వాతే ఆయన ప్రకటన చేస్తారని సమాచారం. బీజేపీ అధిష్టానానికి అన్ని విషయాలు వివరించిన తర్వాతే ఆయన కీలక నిర్ణయం తీసుకుంటారని, కొత్త పార్టీ విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారని కూడా తెలుస్తోంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో ఒక కొత్త రాజకీయ పార్టీని నడపడం అంత సులభం కాదని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. గతంలో పార్టీలు ఏర్పాటు చేసి చేదు అనుభవాలు ఎదుర్కొన్న వారి చరిత్ర ఈటెలకు తెలుసని, అందువల్లే ఆయన కొత్త పార్టీ పెట్టే సాహసం చేయకపోవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. మరి ఈటెల రాజేందర్ తీసుకునే నిర్ణయం ఏమిటి? ఆయన రాజకీయ భవిష్యత్తు ఏ దిశగా సాగనుంది? ఇది కాలమే చెప్పాలి.

## ఆకాశంలో సగం.. అవినీతిలోనూ పోటీ?

సాధారణంగా నేటి కాలంలో మహిళలు సాధిస్తున్న విజయాలు పురుషులకు సైతం అసూయ కలిగిస్తున్నాయి. అనేక అడ్డంకులను, కట్టుబాట్లను దాటుకొని మహిళలు విజయాలను సొంతం చేసుకుంటున్నారు. వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ, "ఆకాశంలో సగం.. అవకాశాలలో సగం" అని నిరూపిస్తున్నారు. అయితే, కొంతమంది మహిళా అధికారులు మాత్రం అవినీతిలో పురుష అధికారులతో పోటీ పడుతుండటం విస్మయానికి గురిచేస్తోంది. గతంలో ఏసీబీ దాడులు చేసినప్పుడు పురుష అధికారులు మాత్రమే పట్టుబడేవారు, వారు మాత్రమే జైలుకు వెళ్ళేవారు. కానీ నేటి కాలంలో పురుషులను మహిళా అధికారులు డామినేట్ చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ వెల్లడించిన గణాంకాలు ఇందుకు నిదర్శనం. సంబంధిత శాఖలో మహిళా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించి, భారీగా లంచాలు వసూలు చేస్తున్నారు. అయితే, కొంతమంది బాధితులు అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించడంతో ఈ మహిళా అధికారుల బండారం బయటపడింది. గణాంకాలు చెప్పే నిజం: పదుల సంఖ్యలో పట్టుబడిన మహిళా అధికారులుతెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ చేసిన దాడుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 18 మంది మహిళా అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు. వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు లంచాలు తీసుకుంటూ పట్టుబడటం గమనార్హం. పైగా, లంచాలు తీసుకునే విషయంలో వీరు డిమాండ్ చేస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఇక పురుష అధికారులలో వంద మందికి పైగా ఆఫీసర్లు ఏసీబీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డారు. అయితే, మహిళా అధికారులు ఎక్కువగా రెవెన్యూ, ఇరిగేషన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థల పరిధిలో పని చేసేవారే ఏసీబీ దాడుల్లో పట్టుబడటం విశేషం.

**"భయం లేదు.. డిమాండ్ చేస్తున్నారు" – ఏసీబీ అధికారులు**

"మహిళా అధికారులు ఇటీవల మేము చేస్తున్న దాడుల్లో దొరికిపోతున్నారు. లంచాలు వసూలు చేసే విషయంలో మహిళా అధికారులు ఏమాత్రం తగ్గడం లేదు. గతంలో మహిళా అధికారుల్లో కొంత భయం ఉండేది. కానీ ఇప్పుడు అది పూర్తిగా మారిపోయింది. పైగా డబ్బులు వసూలు చేసే విషయంలో వారు డిమాండ్ పూర్వక వైఖరి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా అధికారులపై ఫిర్యాదులు పెరిగిపోయాయి. పక్కా ఆధారాలతో రంగంలోకి దిగిన తర్వాత, ఇటువంటి లంచగొండి అధికారులను పట్టుకుంటున్నాం. ఆధారాలతో సహా వారిని చట్టం ముందు దోషులుగా నిలబెడుతున్నాం" అని అవినీతి నిరోధక శాఖ అధికారులు వెల్లడించారు.

## అన్ని హద్దులు దాటుతున్న ఈడీ

న్యూఢిల్లీ, జూలై 21: ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అన్ని హద్దులు దాటుతున్నదని సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయ సలహా ఇచ్చేందుకు లేదా దర్యాప్తు సందర్భంగా క్లయింట్లకు ప్రాతినిధ్యం వహించేందుకు న్యాయవాదులను ఈడీ పిలిపించడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం తెలియచేసింది. దీనిపై మార్గదర్శకాలు అవసరమని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. న్యాయవాద వృత్తి స్వతంత్రతపై అటువంటి చర్యల ప్రభావాన్ని చర్చించేందుకు సుమోటోగా విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. సీనియర్ న్యాయవాదులు అరవింద్ దతర్, ప్రాత్ వేణుగోపాల్‌కి ఈడీ సమన్లు జారీచేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. న్యాయవాది, క్లయింట్ల మధ్య సంభాషణలు వారి ఇష్టపూర్వకంగా ఉంటాయని, న్యాయవాదులకు నోటీసులు ఎలా జారీ చేస్తారని సీజేఐ ప్రశ్నించారు. ఈడీ అన్ని హద్దులను దాటుతోందని ఆయన ఆక్షేపించారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందిస్తామని ఆయన తెలిపారు. సీనియర్ న్యాయవాది దతార్ వంటి న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి ఈడీ నోటీసులు జారీచేయడం న్యాయవాద వృత్తిని ప్రాక్టీసు చేసే వారిపై తీవ్ర ప్రభావం చూపగలదని న్యాయవాదులు వాదించారు. కాగా, అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కల్పించుకుంటూ ఈ అంశం అత్యున్నత స్థాయికి వెళ్లిందని, న్యాయ సలహాను ఇచ్చేందుకు న్యాయవాదులకు నోటీసులు జారీచేయవద్దని ఈడీని ఆదేశించడం జరిగిందని చెప్పారు. న్యాయ అభిప్రాయాలు ఇచ్చేందుకు న్యాయవాదులకు సమన్లు జారీచేయకూడదని సొలిసిటర్ జనరల్ చెప్పారు. అయితే తప్పుడు కథనాలు సృష్టిస్తూ కేంద్ర దర్యాప్తు సంస్థలపై అపఖ్యాతి పాల్జేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అయితే న్యాయవాదులు మాత్రం న్యాయ సలహా ఇచ్చేందుకు న్యాయవాదులకు సమన్లు జారీచేయడం మాత్రం ప్రమాదకర సంప్రదాయాలను నెలకొల్పుతుందని వాదించారు. ఇది కొనసాగిన పక్షంలో న్యాయవాదులు నిజాయితీగా, స్వంతంత్రంగా సలహాలు ఇవ్వడానికి వెనుకాడతారని ఓ న్యాయవాది తెలిపారు. జిల్లా కోర్టు న్యాయవాదులు సైతం అకారణంగా వేధింపులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న అటార్నీ జనరల్ జరుగుతున్న పరిణామాలు తప్పేనని ఒప్పుకున్నారు. కాగా, తమ దృష్టికి వచ్చిన వార్తలు చూసి ఆశ్చర్యపోయామని సీజేఐ తెలిపారు. అయితే మీడియా కథనాల ఆధారంగా అభిప్రాయానికి రాకూడదని సొలిసిటర్ జనరల్ హెచ్చరించారు. ఈ అంశంపై సమగ్ర వివరాలను అందచేయాలని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తోసహా అన్ని పక్షాలను ధర్మాసనం ఆదేశించింది.

# ఉభయ సభల్లో రభస

ఎంపీలంతా పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభ కార్యకలాపాలకు ఆటంకం కలిగింది. 12 గంటలకు రాజ్యసభలో క్వశ్చన్ అవర్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఎంపీలు వాకౌట్ చేశారు. ఈక్రమంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను నేటికీ గుర్తించలేదన్నారు. ఉగ్రదాడి జరిగిన రోజున (ఏప్రిల్ 22న) పహల్గాంలో భద్రతా లోపాలు ఉన్నాయని స్వయంగా జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఆ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకోవాలని అన్ని పార్టీలు కోరుకుంటున్నాయని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన కొన్ని వివరాలను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్), డిప్యూటీ ఆర్మీ చీఫ్, మరో సీనియర్ ఆర్మీ ఉన్నతాధికారి వెల్లడించారని ఖర్గే చెప్పారు. మరోవైపు విపక్షాల డిమాండ్‌పై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర చర్చకు నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి అలాంటి సైనిక ఆపరేషన్ ఎన్నడూ జరగలేదన్నారు. పహల్గాం ఉగ్రదాడిపైనా చర్చిస్తామని తెలిపారు. ఇంతకుముందు పార్లమెంటు బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలోనూ ఈ వివరాలను విపక్షాలకు తాము తెలిపామని నడ్డా చెప్పారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై సభ్యులు కోరుకున్నన్ని రోజులు పూర్తిస్థాయి చర్చ జరుగుతుందని విపక్ష ఎంపీలకు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ కూడా హామీ ఇచ్చారు. దీనిపై తాను అన్ని పార్టీల నేతలతో మాట్లాడుతానన్నారు. అయితే ఆలస్యం చేయకుండా ఆపరేషన్ సిందూర్‌పై వెంటనే చర్చను మొదలుపెట్టాలని ఖర్గే కోరారు. దీనిపై నడ్డా స్పందిస్తూ, తాము చర్చ నుంచి తప్పించుకునే యత్నం చేయడం లేదన్నారు. ఈక్రమంలో రాజ్యసభ ఛైర్మన్ ధన్‌ఖర్ కలుగజేసుకుంటూ, అన్ని పార్టీల ఎంపీలు పరస్పర గౌరవ భావంతో మెలగాలని కోరారు. పరుష పదజాలాన్ని, వ్యక్తిగత దూషణలను ఏ వేదికపైనా చేయొద్దన్నారు. ఘర్షణలు, విమర్శలు అనేవి అర్ధవంతమైన రాజకీయాలు కానే కావని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలో ఏ ఒక్కరు కూడా భారత ప్రయోజనాలను వ్యతిరేకించరని ధన్‌ఖర్ పేర్కొన్నారు. భారత నాగరికతలోని విలువలకు వ్యతిరేకంగా ఉండే నడవడిని విడనాడాలన్నారు. పార్లమెంటు సమావేశాలు అర్థవంతంగా జరగాలంటే, చర్చలు, సంప్రదింపులు మాత్రమే మార్గాలని జగదీప్ ధన్‌ఖఢ్? స్పష్టం చేశారు. భారతదేశ చారిత్రక బలం కూడా చర్చలు, సంప్రదింపులు, సంభాషణలపైనే ఆధారపడి ఉందన్నారు. ఆ బాటలోనే పార్లమెంటు చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఎంపీలకు ఆయన పిలుపునిచ్చారు. అంతర్గత కుమ్ములాటల వల్ల మన శత్రువులకు బలం వస్తుందని, మనల్ని విభజించే సామర్థ్యం వాళ్లకు లభిస్తుందన్నారు. నివాసంలో నోట్ల కట్టలు లభ్యమైన వ్యవహారంలో జస్టిస్ యశ్వంత్ వర్మపై 200 మందికిపైగా ఎంపీలు పార్లమెంటులో సోమవారం అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 145 మంది ఎంపీలు, రాజ్యసభలో 63 మంది ఎంపీలు ఈ తీర్మానానికి సంబంధించిన నోటీసులు అందించారు. లోక్‌సభలో ఈ నోటీసులు అందించిన ఎంపీల్లో అనురాగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీపీ చౌదరి, సుప్రియా సూలే, కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మకు వ్యతిరేకంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 124, 217, 218 కింద ఈ నోటీసులు అందించారు. జడ్జీ తొలగింపునకు సంబంధించిన తీర్మానంపై కనీసం 100 మంది లోక్‌సభ ఎంపీలు, 50 మంది రాజ్యసభ ఎంపీలు సంతకాలు చేయాల్సి ఉంటుంది. 145 మంది లోక్‌సభ ఎంపీలు, 63 మంది రాజ్యసభ ఎంపీలు సంతకాలు చేసినందుకు ఈ తీర్మానం తదుపరి దశకు చేరడం దాదాపు ఖాయమైంది. దీనిపై రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్ తుది నిర్ణయాన్ని తీసుకోనున్నారు. నివాసంలో నోట్ల కట్టలు లభ్యమైన వ్యవహారంతో తనకు సంబంధం లేదని జస్టిస్ యశ్వంత్ వర్మ అంటున్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన అంతర్గత దర్యాప్తు కమిటీ విచారణ జరిపి, నోట్ల కట్టలు లభ్యమైన స్టోర్ రూంపై జడ్జి, ఆయన కుటుంబానికే పూర్తి పట్టు ఉందని తేల్చింది.

# బైబిల్స్ తగులబెట్టిన 9 మంది దోషులను ఆరెస్ట్ చేయడం పట్ల హర్షం వ్యక్తం

-తెలంగాణ పోలీసులకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు
-ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినంగా చర్యలు చేపట్టాలి



-ఇల్లేందు లో బైబిల్స్ తగులబెట్టిన 9 మంది దోషులను ఆరెస్ట్ చేయడం పట్ల హర్షం వ్యక్తం
-మతస్వేచ్ఛ అన్నీ మతాలకు రాజ్యాంగం కల్పించిన హక్కు
-బిషప్ దుర్గం ప్రభాకర్ - క్రైస్తవ రాష్ట్ర నాయకులు


మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:హుజూర్ నగర్ టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ.గడ్డం డేవిడ్ రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దుండగులు,మతోన్మాదులు ఇల్లేందులో బైబిల్స్ తగలబెట్టటం హెయమైన చర్య అనీ,మతస్వేచ్ఛ అన్నీ మతాలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అనీ,పర మత సహనం కలిగి ప్రతి ఒక్కరూ ఉండాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను ఆరెస్ట్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ పోలీసులకు, ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపారు.మరల ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం,పోలీస్ శాఖ,డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు, హుజూర్ నగర్ పాస్టర్స్ చైర్మన్,నియోజకవర్గ సెక్రటరీ, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ నారాయణరావుకు ఘన నివాళి



చిలుకూరు//మనప్రజాప్రతినిధి:తెలంగాణ సాయుధ పోరాట యోధులు నిస్వార్ధ జీవి సామాజిక బాధ్యతలు గుర్తించి తన యావత్ జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన దొడ్డ నారాయణరావుకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుమాట్లాడుతూ నారాయణరావు జీవితం ఆదర్శనీయమని ప్రజా శ్రేయస్సు కై నిరంతరం తపించిన మహానుభావుడు అని అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం వామపక్ష ఉద్యమానికే కాక సామాజిక ఉద్యమాలకు కూడా తీరని లోటని ఆయన ఏ ఆశయ సాధనకై తపించాడో ఆ ఆశయ సాధనకై అందరూ తమ వంతు పాత్రను సమర్ధవంతంగా పోషించడమే ఆయనకిచ్చే ఘన నివాళి అని ఆయన అభిప్రాయపడ్డారు నారాయణరావు దశాబ్దాల కాలం ప్రజాప్రతినిగా మరియు పార్టీ బాధ్యతలు నిర్వహించినప్పటికీ ఏనాడు కూడా పదవులను ఆశించకుండా పదవులే ఆయనని వరించాయని ఇది ఎంతో మహోన్నతమైన విషయమని ఆయన అన్నారు కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా ఉపాధ్యక్షుడు సిరాపురపు శ్రీనివాస్ జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ పరికే భరత్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ పాల్గొన్నారు

# కొమురెల్లి మల్లన్నను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్




మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి సోమవారం రోజు జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ కుటుంబ సభ్యులతో వచ్చి స్వామివారి దర్శనం చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు,స్వామివారి వేద ఆశీర్వచనం,ప్రసాదం,శేష వస్త్రం,అందించారు.దర్శనం అనంతరం ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని అందించారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్,ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు,ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ హరి ప్రసాద్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం

-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి తెలిస్తే వెంటనే సమాచారం అందించండి



మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఇల్లందు డిఎస్పీ చంద్రభాను ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్,విజయలక్ష్మి నగర్ లో ఇల్లందు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను ఆధ్వర్యంలో సోమవారం రోజు ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలోని 21 పిట్ ఏరియా తిలక్ నగర్ మరియు విజయలక్ష్మి నగర్ లలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కాలానీలలోని ఇండ్లలో సోదాలు నిర్వహించడం జరిగింది.ఇట్టి సోదాలలో సరిగ్గా పత్రాలు లేని 15 ఆటోలు,52 బైకులను సీజ్ చేసి జరిమానాను విధించడం జరిగిందన్నారు.అదేవిధంగా గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత పదార్ధాలను కనుగొనడానికి నార్కోటిక్ డాగ్స్ ద్వారా సోదాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం అక్కడి స్థానికులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇల్లందు డిఎస్పి చంద్రభాను పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ సూచనలు మేరకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.తమ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.మట్కా,జూదం,బెట్టింగ్,గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు.ఇట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు.కాలనీవాసులందరూ కలిసి తమ తమ ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేరాలు నియంత్రణకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుమారుగా 80 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆంధ్రా నీరు చాలడం లేదు" తెలంగాణ నీరు ఇప్పించండి



వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 21:సత్తుపల్లి,జూలై21, మన ప్రజాప్రతినిధి న్యూస్: ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని కేజీ మల్లెల,శంభునిగూడెం గ్రామాల రైతుల పంట చేలకు సాగునీరు వచ్చే దానికి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు లేక ఆంధ్రా కు చెందిన కాకర్ల మేజర్ కాలువ నీరు చాలక ఇబ్బందులు పడుతున్నామని ప్రత్యామ్నాయ కాలువ ఏర్పాటు చేయాలని కోరుతూ ఖమ్మంజిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు సోమవారం రైతులు వినతిపత్రాన్ని అందించారు.ఎమ్మెల్యే స్పందిస్తూ గోదావరి జలాలను తెచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సాగర్ కాలువ నీరు వదలాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో: సుధీర్ తదితర రైతులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం ముఠా అరెస్ట్ చేసిన పోలీసులు

మేళ్లచెరువు//మనప్రజాప్రతినిధి:మేళ్లచెరువు మండలంలో రామాపురం గ్రామంలో ఒక షెడ్ లో కల్తీ మద్యం తయారు చేస్తున్న ముఠా ను స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సాయం తో అరెస్టు చేయడం జరిగింది.మేళ్లచెరువు మండలం రాంపురం గ్రామానికి చెందిన తోట శివ శంకర్ అను వ్యక్తి సూర్యప్రకాష్ అను వ్యక్తి ఇల్లు మరియు షెడ్ లో సుమారు 832 లీటర్ల స్పిరిట్ ను నిల్వ చేయడం జరిగింది.ఖాళీ బాటిల్స్ లో స్పిరిట్ ను నింపి కాప్స్ బిగించి నకిలీ లేబుళ్ల ని అతికించి అమ్మే ప్రయత్నం చేస్తుండగా విశ్వసనీయ సమాచారం మేర కు హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సూపరిండెంట్ అంజి రెడ్డి ఆధ్వర్యం లో హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తో కలసి సంయుక్తం గా దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడుల లో 832 లీటర్ల స్పిరిట్ తో పాటు 326 లీటర్ల బ్యాటిల్ లో నింపబడిన 38 కాటన్ల ఏం సి విస్కీ బాటిల్స్ ను స్వాధీనం చేసుకోవడమైనది.నకిలి లేబుల్స్ మరియు ఎక్సైజ్ హీల్స్ తో పాటు స్వాధీనం చేసుకోవడమైనది.



# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో
## నిరుపేదలకు అల్పాహార పంపిణీ



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి: లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో, లిక్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన వారి మనవరాలు బోధ నిధి (శ్రీకాంత్ రెడ్డి సుష్మ దంపతుల కుమార్తె) పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక సేవాకార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ, పేదలకు చేయు సేవలో లభించే తృప్తి మరే దానిలో ఉండదు. లయన్స్ క్లబ్ ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుంది అని అన్నారు. లయన్స్ క్లబ్ మిత్రుల అందరూ తమ కుటుంబంలోని ప్రత్యేక సందర్భాలను ,ప్రత్యేక రోజులను పేదవారికి సేవనందించే సేవా కార్యక్రమాల చేయాలని ఆకాంక్షిస్తున్నాం" అని పేర్కొన్నారు. డిస్టిక్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారు క్లబ్ ద్వారా 5000 రూపాయలు విలువగల సేవా కార్యక్రమాన్ని ప్రకటించినందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందించారు ఇదే విధంగా అందరూ ముందుకు వచ్చి నిరుపేదలకు సహాయం చేసేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, గుండా సత్యనారాయణ, కొనతం ఆదిరెడ్డి, కందిబండ శ్రీనివాసరావు, చిలక రాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళ నాగార్జున, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# చేర్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన
## హుస్నాబాద్ ఏసిపి సదానందం




మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం సందర్శించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి వర్టికల్ వారీగా ఎవరెవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని,విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని,అంకితభావంతో విధులు నిర్వహించాలని,ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలని,గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం, మాట్లాడుతూ పోలీస్



స్టేషన్ కి వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు,సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. సైబర్ నేరాలు,తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు,ఇసుక, పిడిఎస్ రైస్,గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను,ఎస్ఐ నవీన్, ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్లు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ఆశీర్వాదం తీసుకున్న
## విజయ్ కుమార్




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్: కొండపాక వాసి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ జన్మదిన సందర్భంగా రాష్ట్ర టూరిజం, భాష సంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహాదారుడు దరువు ఎల్లన్న తో కలిసి రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని హైదరాబాదులోని వారి నివాస0లో కలిసి పుట్టినరోజు సందర్భంగా మంత్రి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని విజయకుమార్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... విజయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. అలాగే నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండే నీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు.

# గోల్డ్ షాప్ దొంగతనం ప్రదేశాన్ని పరిశీలించిన
## జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా :సూర్యాపేట జిల్లా కేంద్రంలో సాయి సంతోషి జూవెలర్స్ నందు జరిగిన దొంగతనం ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ స్థానిక డిఎస్పి పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. దొంగతనం జరిగిన తీరు చుట్టుపక్కల ప్రదేశాలను పరిశీలించి సిబ్బందికి సూచన చేశారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసును చేదించడానికి



5 పోలీసు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, దొంగతనానికి పాల్పడ్డ వారిని త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్గంలో ఉన్న సిసిటివి కెమెరాలు పరిశీలించాలని ఆధారాలను సేకరించాలని సంబందిత పోలీసు అధికారులకు సూచించారు. పోలీస్ టీమ్స్ క్లూస్ సేకరిస్తున్నారు అన్నారు. ప్రజలు, వ్యాపారులు కమ్యూనిటీ రక్షణలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పి గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, పోలీసు టెక్నికల్ టీమ్స్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# ఆనంద నిలయంలో
## ప్రత్యేక పూజలు





మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ పుట్టినరోజు సందర్భంగా కొండపాక శివారిలో గల ఆనంద నిలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించి విజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి పండ్లు పంచడం జరిగింది, జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమంలో చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ... పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా పేదలకు సహాయం చేస్తే అందులో ఉన్న తృప్తి మరెందులోనూ ఉండదన్నారు. విజయ్ కుమార్ పుట్టినరోజు వృద్ధులకు, చిన్నారులకు పండ్లు, అన్నదానం చేయడం వారికి ఎంతో సంతృప్తిని ఇచ్చింది. అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయంగా మరెన్నో అత్యున్నత స్థానాలను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రవణ్, ఆకారం సరోజ శీను, అంకిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ నర్సింగారావు, జప్తి నాచారం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కిషన్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి భాను, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుంచం రవి, తిమ్మారెడ్డిపల్లి నాగరాజు, విష్ణు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సమయానికి రారు ల
## పనులు చేయరు...

శ్రీకాకుళం జిల్లా//సరుబుజ్జి ప్రజాప్రతినిధి: సరుబుజ్జిలి రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో పాటు పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దీంతో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు చెట్ల కింద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. సమయానికి రారు.. పనులు చేయరు..సమయపాలన పాటించని సరుబుజ్జిలి రెవెన్యూ సిబ్బంది చెట్ల కింద పడిగాపులు కాస్తున్న ప్రజలు 11 గంటలు దాటినా ఖాళీ కుర్చీలే దర్శనం సరుబుజ్జిలి రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో పాటు పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. దీంతో వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు చెట్ల కింద పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. రోజూ 11 గంటల తర్వాత కార్యాలయానికి వచ్చి ప్రజా సమస్యలు పట్టించుకోకుండా వారి పనులు చూసుకొని తీరిగ్గా ప్రజా సమస్యలపై స్పందిస్తారు. అప్పటికప్పుడు పరిష్కరించే పనులను కూడా రోజుల తరబడి ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. ఉదయం 10:30 గంటలకు రావాల్సిన అధికారులు అంతా.. మా ఇష్టాం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సరబుజ్జిలి రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ నుంచి కిందిస్థాయి సిబ్బంది కూడా సమయపాలన పాటించడం లేదు. రోజుల తరబడి 11 గంటలు దాటినా అధికారులు మాత్రం కార్యాలయానికి రావడం లేదు. 12 గంట లు దాటిన తర్వాత ఒక్కొక్కరు కార్యాలయానికి చేరుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని సిబ్బంది సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు



## మానవత్వం చాటుకున్న ఆత్మకూర్ గ్రామం యువకులు
# మెగా రక్తదాన శిబిరం

సదాశివపేట జూలై 21 (మన ప్రజా ప్రతినిధి ) :సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామ యువకులు రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఆత్మకూరు బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ వెంకటేష్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు రక్తదానం చేస్తే వారు పునర్జన్మ పొందుతున్నారు. 85 మంది రక్తదానం చేసే విధంగా కృషి చేసిన ఆత్మకూరు బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు రవినీ అభినందించారు. అనంతరం తాజా మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, సర్పంచ్ ఇందూరి గంగన్న మాట్లాడుతూ.. రక్తదానం చేస్తే బలహీన పడుతాం అనుకుంటారు కానీ రక్తదానం చేస్తే యువకులు మరింత ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో



నాయకులు అమరేందర్ రెడ్డి, సయ్యద్ పరిధోద్దిన్,ఏదుల సంగమేశ్వర్, దర్జీ సుధాకర్ ,గొల్లపల్లి జయరాజ్ , మడు పతి సిద్ధులు స్వామి,గోంగులూరు సుభాష్, యువ నాయకులు ఇందూరి శ్రీనివాస్ రెడ్డి , వడ్ల బ్రహ్మం. సయ్యద్ సలీం ,తమ్మలి సాగర్ , గుత్తే ప్రవీణ్ ,జొన్నాడ శేఖర్ , గందె రాజు, చిరంజీ చరణ్ సింగ్, ఏదుల బసవరాజ్, కపిల నరేష్, సింగూరి వేణు యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యాలయాలకు పర్యవేక్షణ కరువైంది

శ్రీకాకుళం జిల్లా//సరుబుజ్జిలి ప్రజా ప్రతినిధి దినపత్రిక : మండల పరిశీలకులుగా పనిచేస్తున్న అమ్మణమ్మ, జానకి మండలానికి అందుబాటులో ఉండకపోవటం, కార్యాలయానికి ఎప్పోడో గాని రాకపోవటంతో అంగన్వాడీ కార్యకర్తలకు అలుసు అయిపోయింది. కార్యకర్తల పొరపాట్లు గూర్చి నిలిదిస్తే, పర్యవేక్షణ అధికారుల పై గుస్సు మనే పరిస్థితి. శనివారం గోనుపాడు అంగన్వాడీ కార్యాలయంలో బాధ్యత రహిత్యాన్ని గూర్చి ప్రశ్నిస్తి మండల పర్యవేక్షణ అధికారులు సమాదానం చెప్పలేని దుస్థితి. అంతా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ని అడిగి చెప్తాం అంటు



సమాదానాలు. అంగన్వాడీ కార్యాలయాలపై కనీస అవగాహనా లేకపోవటం అధికారుల నిర్లక్ష్యనికి నిదర్శనం. అంగన్వాడీ పర్యవేక్షణ అధికారులు, కార్యకర్తలు చేసిన తప్పులకు పసిపిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. గోనుపాడు అంగన్వాడీ కార్యకర్త కూనా లక్ష్మి అలియాస్ మామిడి లక్ష్మి ని ప్రశ్నించగా జ్వరాలు వాళ్ళ పిల్లలు రావటం లేదు..... అని సమాధానం. పౌష్టికాహార లోపం వల్ల జ్వరాలు కాకా ఇంకేమి వస్తాయి...? దీనిపై కనీసం వివరణ తెలుపలేని దయానియా స్థితిలో అంగన్వాడీ మండల పర్యవేక్షకుల పరిస్థితి. దీనిపై చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎలాంటి చర్యలు తీసుకొంటారో వేచి చూద్దాం


# తిరుపతిలో
## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం..

ప్రజాప్రతినిధి//రేణిగుంట మండలం :సాంకేతిక లోపంతో గాల్లో చక్కర్లు తిరుపతి నుండి హైదరాబాదు కు 7.20 గంటలకు బయలుదేరినా విమానం టెక్నికల్ సమస్యతో నలబై నిమిషాలు పాటు గాల్లో చక్కర్లు కోట్టినా విమానం..తరువాత మళ్ళీ తిరుపతి లోనే విమానం సెఫ్ ల్యాండ్ చేసినా ఫైలెట్ ప్రత్యామ్నాయం ఎర్పాటు చేయకపోవడంతో తిరుపతి ఎయిర్ పోర్టులో ప్రయాణికుల ఆందోళన.....12 గంటల అనంతరం ఉదయం స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటు. ఇండిగో స్పెషల్ ఫ్లైట్ రావడంతో కాసేపట్లో బయలుదేరునున్న ప్రయాణికులు



# ఆలయంలో ఆడి కృత్తిక వేడుకలు.....

ప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం:ఈరోజు ఆడికీర్తిక సందర్భంగా తేరువీధి నందు వెలిసిన శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఆడికీర్తికను పురస్కరించుకొని అంగరంగ వైభవం అభిషేకాలు ,అన్నదానాలు, కలశము పూజ





నిర్వహించారుదీంట్లో భాగంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి నెల కీర్తిక ఆనవాయితీగా వస్తుంది ఈ ఆషాడ మాసంలో వచ్చేటువంటి కీర్తికను ఆడికీర్తిక అని భావిస్తారు ఈ ఆడి కీర్తిక నాడు స్వామివారి మొక్కలను కావిడి రూపంలో చెల్లించుకుంటారు ఈ యొక్క ఆడికీర్తిక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఎంతో విశేషమైన రోజుగా భావిస్తున్నామన్నారు దీంట్లో భాగంగా ఆలయ కమిటీ మెంబర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తస్మా జాగ్రత్త

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :తిరుపతి రైల్వే స్టేషన్లో టెక్నాలజీని వాడుతూ ప్రయాణికుల సొమ్మును కాజేస్తున్న దొంగ అరెస్ట్ తిరుపతి రైల్వే స్టేషన్ లో సాధారణ ప్రయాణికుని వలె రైల్వే టికెట్ తీసుకుని తన తోటి ప్రయాణికులతో తన మీద నమ్మకం వచ్చేలా మాట్లాడుతూ నమ్మకం కలగగానే తోటి ప్రయాణికులు యొక్క మొబైల్ ను, తను బంధువులతో, మిత్రులతో మాట్లాడడానికి అని చెప్పి, తీసుకొని వారికి తెలియకుండా, వారి యొక్క ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం మరియు ఇతరత్రా డబ్బును పంపడానికి మరియు స్వీకరించడానికి ఉపయోగించే యాప్ లను వాడుతూ, వాటి నుండి ప్రయాణికుల సొత్తును కాజేసి తనకు నచ్చిన వారి బ్యాంకు ఖాతాలకు పంపించుకుంటూ ప్రయాణికులను బురిడీ కొట్టిస్తున్న దొంగను గవర్నమెంట్ రైల్వే పోలీస్ మరియు రైల్వే భద్రత దళం వారు సంయుక్తంగా కలిసి ఎంతో చాకచక్యంగా అరెస్టు చేశారు. పోలీసులు చేపట్టిన విచారణలో సదరు దొంగ ఒంగోలు చెందిన వేణుబాబు అని తాను గత



సంవత్సరం 2024, అక్టోబర్ నెలలో తిరుపతి రైల్వే స్టేషన్ కు, ప్రయాణం కొరకు వచ్చిన ఒక ప్రయాణికుని నమ్మించి, తన వద్ద నుండి మొబైల్ ని తీసుకొని, 87 వేల రూపాయలను తనకు నచ్చిన బ్యాంకు ఖాతాలకు పంపించుకున్నాడు అని తెలియజేశాడు. విచారణ అనంతరం, దొంగ వద్ద నుండి 87 వేల రూపాయలను స్వాధీన పరచుకుని, చట్టపరంగా తనమీద తగు చర్యలు తీసుకుంటున్నారు. కావున, ప్రయాణికులు వారి ప్రయాణ సమయంలో ఎదుటివారిని నమ్మి మొబైల్స్ ను ఎదుటివారికి ఇవ్వకూడదని మరియు ఎదుటివారి ఇచ్చే తినుబండారాలు గాని ఇతర వస్తువులు గాని తీసుకొని మోసపోకూడదని ఆర్పీఎఫ్ మరియు రైల్వే పోలీస్ వారు తెలియజేశారు. శ్రీ సందీప్ కుమార్, ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ మరియు శ్రీ ఆశీర్వాదం ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ వారి నేతృత్వంలో ఎంతో చాకచక్యంగా దొంగను పట్టుకున్న ఎస్ఐలు ధర్మేంద్ర మరియు రామకృష్ణ వారి బృందాలను రైల్వే విభాగం వారు ప్రశంసించారు

# శ్రీ మహంకాళి అమ్మవారి ఊరేగింపు లో మాజీ మంత్రి హరీష్ రావు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:చేగుంట పట్టణ కేంద్రం లో గల శ్రీ మహంకాళి,అమ్మవారి రెండవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా, డిష్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన, పలహార బండి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి,తాజా మాజీ జడ్పీటీసీ,సొసైటీల చైర్మన్లు,వైస్ చైర్మన్లు,తాజా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు,చేగుంట మండల తాజా మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,ఉప సర్పంచులు,సొసైటీ డైరెక్టర్లు వివిధ గ్రామల అధ్యక్షులు, ఉప అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షుల, బూత్ అధ్యక్షులు,వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.




# పరామర్శించిన నాయకులు

సరుబుజ్జిలి//ప్రజాప్రతినిధిదినపత్రిక: సోమవారం పొందూరు మండలం, రాపాక గ్రామానికి చెందిన పతివాడ ఆనందరావు గారు తీవ్ర అస్వస్థతతో శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నందున వారిని ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ పరామర్శించడం జరిగింది

